ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించండి

- ఆర్‌టిసి అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్‌టిసి రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఇక్కడ ఆర్‌టిసి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

భాగ్యనగర రహదారులకు కంపెనీల పేర్లు

- అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రాధాన్యం
- యుఎస్ఐఎస్‌పిఎఫ్ వార్షిక సమ్మిట్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి విజన్‌పై ప్రశంసలు కురిపించిన టెక్ దిగ్గజాలు

ఢిల్లీ సదస్సులో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయనీ, హైదరాబాద్‌లో ఆ ట్రెండ్‌ను మార్చి ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీల పేర్లను పెడతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు హైదరాబాద్ ఉత్తమ గమ్యస్థానమని భరోసానిచ్చారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంత వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. 35 ఏండ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. దేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని తెలిపారు. జిసిసిలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను సిఎం ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని నొక్కి చెప్పారు. అద్భుత మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారబోతున్నదని చెప్పారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఓఆర్‌ఆర్-ఆర్‌ఆర్‌ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని ఆయన వివరించారు. చైనా మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందనీ, ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సిఇఒ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అని కొనియాడారు. తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా (బోల్డ్), సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది. యూఎస్ఐఎస్‌పిఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ముఖేశ్ ఆఘి మాట్లాడుతూ... డిసెంబర్ 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్-2025కు హాజరవుతామనీ, తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని ఆసక్తిగా ఉన్నామని చెప్పారు.

టెట్ షెడ్యూల్ విడుదల

- జనవరి 3 నుంచి 31 వరకు పరీక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) షెడ్యూల్ ను పాఠశాల విద్య సంచాలకులు, టిజిటెట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఇ నవీన్ నికోలస్ విడుదల చేశారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది.. శనివారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరిస్తారు. ఈ నెల 29 వరకు టెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 2026 జనవరి 3 నుంచి 31 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు గతంలో ఇచ్చిన నిబంధనలను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపును ఇవ్వగా, తాజాగా ఆ ఉత్తర్వులను విద్యాశాఖ సవరించింది. టెట్ పరీక్షను 2010 నుంచి నిర్వహిస్తూ వస్తున్నారు. 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ ఉత్తీర్ణత సాధించారు. అంతకుముందు నియమితులై సర్వీసు కొనసాగుతున్న వారిలో కొందరు మాత్రమే టెట్ ఉత్తీర్ణత సాధించగా, మరికొందరు సాధించాల్సి ఉన్నది. కాగా, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1న తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. తీర్పు ఇచ్చిన తర్వాత రెండేండ్లలో అంటే 2027 నాటికి ఉత్తీర్ణులు కావాలని స్పష్టం చేసింది. అయితే ఐదేండ్లలో పదవీ విరమణ చేయబోయేవారికి మాత్రమే టెట్ అవసరం లేదని మినహాయింపునిచ్చింది. అయితే వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాసవ్వాలని తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసి, టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

టెట్ ఫీజును తగ్గించాలి

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు ఫీజు గతంలో వలె రూ.1,000 కాకుండా ఈ సారి తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం కోరింది. ఈ మేరకు ఆ సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్ టెట్ పేరుతో ఫీజును పెంచడం నిరుద్యోగులకు ఆర్థిక భారంగా ఉందని ఆ సంఘం పేర్కొంది.

అడ్వెంట్ హోటల్స్ లిస్టింగ్

ముంబయి : లగ్జరీ హోటల్ల యజమానిగా ఉన్న అడ్వెంట్ హోటల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ తన ఈక్విటీ షేర్లను నవంబర్ 13 నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్లో లిస్టింగ్ అయినట్లు ప్రకటించింది. ఇది సంస్థ అభివృద్ధి పయనంలో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆ కంపెనీ సిఇఒ, ఎండి రాహుల్ పండిట్ పేర్కొన్నారు.

ఓపెన్‌ఎఐతో ఫోన్‌పే ఒప్పందం

న్యూఢిల్లీ :ప్రముఖ గ్లోబల్ ఎఐ దిగ్గజం ఓపెన్‌ఎఐతో వ్యూవహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఫోన్‌పే తెలిపింది. దీంతో దేశంలో చాట్‌జిపిటి వినియోగాన్ని వేగవంతం చేయడం, పరస్పర వ్యాపార వృద్ధికి మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. ఈ ఒప్పందం ద్వారా ఫోన్‌పే వినియోగదారులు ఫోన్‌పే బిజినెస్ యాప్‌లో చాట్‌జిపిటి కనబడుతుందని, దీనిని భాగస్వామ్య యూజర్లు ఉపయోగించుకో వచ్చని ఫోన్‌పే వ్యవస్థాపకులు రాహుల్ చారి పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో బ్లాక్‌బాడ్ కొత్త సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ : సాఫ్ట్‌వేర్ రంగ సంస్థ బ్లాక్‌బాడ్ భారతదేశంలో తన కార్యకలాపాలు ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, హైదరాబాద్‌లో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కొత్త కార్యాలయం బ్లాక్‌బాడ్ ప్రపంచవ్యాప్త వ్యాపార పరిధిని విస్తరించడమే కాకుండా, గ్లోబల్‌గా ఉన్న వినియోగదారుల కోసం ఆవిష్కరణ, కృత్రిమ మేధస్సు (ఎఐ) సమీకరణ, ఉత్పత్తి అభివృద్ధిని వేగవంతం చేయాలనే సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని బ్లాక్‌బాడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కెవిన్ గ్రెగోయర్ తెలిపారు. హైదరాబాద్ ప్రపంచ స్థాయి ప్రతిభా వాతావరణం, సాంకేతికతతో నిండిన సాంస్కృతిక పునాదిని కలిగి ఉందన్నారు.

సర్వత్రా ఉత్కంఠ

- ఉపఎన్నికపై నేడు తీర్పు
- మొత్తం 10 రౌండ్లలో కౌంటింగ్
- మధ్యాహ్నానికల్లా రిజల్ట్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌వి కర్ణన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ దృష్టిని ఆకర్షించిన జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుకానుండగా, మధ్యాహ్నానికల్లా ఫలితం వెలువడే అవకాశం ఉంది. ఈ తీర్పుతో బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేలనుంది ఫలితాల నేపథ్యంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపిలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, ప్రధాన పోటీ ఈ ముగ్గురి మధ్యే ఉంది.

లెక్కింపునకు అంతా సిద్ధం

యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 10 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఉదయం 8:45 గంటలకు తొలి రౌండ్ ఫలితం వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసి, 144 సెక్షన్ విధించారు.

గెలుపుపై ఎవరికి వారే ధీమా..

సిట్టింగ్ ఎమ్మెల్యే మరణంతో ఖాళీ అయిన ఈ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి మధ్య త్రిముఖ పోరు నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి నవీన్ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుండగా, సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకుంటామని బిఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గట్టి పట్టుదలతో ఉన్నారు. బిజెపి తరపున దీపక్ రెడ్డి పోటీలో నిలిచారు. ఈ నెల 11న జరిగిన పోలింగ్‌లో 48.49 శాతం ఓటింగ్ నమోదైన విషయం తెలిసిందే.

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

పోలింగ్ ముగిసిన అనంతరం వెలువడిన పలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్‌కు విజయావకాశాలు ఉన్నట్టు సూచించాయి. దాదాపు అన్ని సర్వేలు కాంగ్రెస్‌కే మొగ్గు చూపడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అయితే, బిఆర్‌ఎస్ కూడా గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. మొత్తంగా ఈ ఉపఎన్నిక ఫలితం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది.

జోరుగా బెట్టింగ్‌లు!

గెలుపు ఓటములపై అభ్యర్థులతోపాటు వారి మద్దతుదారులు, సాధారణ ప్రజానీకంలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫలితంపై రాష్ట్రవ్యాప్తంగా జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నట్టు సమాచారం. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే సంబరాలకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ఈ ఉప ఎన్నికలో, జూబ్లీహిల్స్ ప్రజాతీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందో మరికొన్ని గంటల్లో తేలనుంది.

కౌంటింగ్‌కు సర్వం సన్నద్ధం ..

జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సన్నద్ధం చేశామని ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. నేడు ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్‌లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. నోటాతో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఈసీఐ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గరిష్టంగా 10 రౌండ్‌లు చేస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు, ఈసీఐ బృంద సభ్యులు పరిశీలిస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారన్నారు. ఎల్‌ఈడీ స్క్రీన్, ఈసీ యాప్ ద్వారా అప్‌డేట్ చేస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్‌లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ స్పష్టం చేశారు. జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, నేడు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి.సాయిరాం, విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు సిఎం బాలల దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి సందర్భంగా సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి బాలలకు శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సిఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలలను జాతి సంపదగా భావించి, వారి మెరుగైన భవితవ్యానికి కృషి చేయాలని సూచించారు. నెహ్రూ ఆకాంక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నెహ్రూ స్ఫూర్తితో ప్రజాప్రభుత్వం పాఠశాల విద్యారంగంలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. చదువుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని తెలిపారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని భరోసా ఇచ్చారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

బిర్సాముండాజయంతి... 'జనజాతీయ గౌరవ దివస్ : బిజెపి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని 'జనజాతీయ గౌరవ దివస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిజెపి అధ్యక్షులు రాంచందర్‌రావు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం బిర్సాముండా స్మారకార్థం జనజాతీయ గౌరవ దివాస్‌గా ప్రకటించిందని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భగవాన్ బిర్సాముండా 1875లో ఝార్ఖండ్ ప్రాంతంలో జన్మించారని గుర్తు చేశారు. 1875 నుంచి 1900 వరకు ఆయన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. కేవలం 25 ఏండ్ల వయసులో ఆయన జైలుల్లో మరణించారని వివరించారు. ప్రతి భారతీయుడూ ఆయన జీవితగాథ గురించి తెలుసుకోవాలని కోరారు. రాంజీ గోండ్, కొమురం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరూ అడవుల్లో నుంచే బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. 1857లో జరిగిన తిరుగుబాటును 'భారత తొలి స్వాతంత్ర్య సమరం'గా గుర్తిస్తామన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE OF TADIPATRI
O.S No : 168/2022
Between:
C.Balamma ...Plaintiff
AND
E.Peddapulla Reddy and 15 Others ...Defendants
Summons to Defendents D15,D16
D15: P. Vijayakumari W/o P.Mohan Dash House No:101. Brundavanam sapthagiri Nagar, Near heart and Brain and Centre, Kurnool Town, Dist.
D16: P.Srilakshmi D/o Mohan Dash MIG-2 Road No.18, Vidhuth Nagar, Tellapur, Village, Medak Mandal and Dist.
పై దావాలో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం 20-11-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆ క్షేపణలు ఉన్న యెడల తెలుపు కోవలేను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
B. SADASIVA REDDY,
K.VENKATA RAMANA REDDY
Advocates, Tadipatri, Cell: 9441587088

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGAR
O.P.NO. 115 OF 2025
BETWEEN:
MOMULA SRAVANTHI ...PETITIONER
A N D
BUSSIREDDY CHANDRAKALA & 2 others ...RESPONDENTS
To
1. BUSSIREDDY CHANDRAKALA, W/o not known, Aged: Major, Occ: not known, R/o H.No.7-5-114/6, Venkateswara Colony, Mahaboobnagar-509 002. Owner of Crime Vehicle Car bearing No.AP 22 AH 1616
2. C.SRIRAM REDDY, S/o C.Raja Reddy, Aged: Major, Occ: Driver, R/o H.No.3-4-103, Laxminagar, Ramanthapur, Hyderabad-500 013. Driver of Crime Vehicle Car bearing No.AP 22 AH 1616
(...Respondents No.1 & 2)
Please take Notice that the above named petitioner filed the above M.V.O.P No. 115 of 2025. U/sec. 166 of the MV Act-1988 and Rules 475/1B of A.P.M.V Rule 1989 and the Hon'ble Court ordered notice to you No.1 & 2 and the same case is posted for your appearance i.e Respondents No.1 & 2. If you fail to appear on **24.11.2025** at:**10:30** A.M, before the above said Hon'ble Court in person or through an advocate the matter will be decided ex-parte.
// BY ORDER OF THE COURT//
P.ACHUTHAM REDDY
Advocate
Mobile No. 9848896888

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM- V ADDL DISTRICT JUDGE, RANGA REDDY DIST., AT: L.B.NAGAR
O.P.NO. 116 OF 2025
BETWEEN:
MOMULA KALPANA ...PETITIONER
A N D
BUSSIREDDY CHANDRAKALA & 2 other ...RESPONDENTS
1. BUSSIREDDY CHANDRAKALA, W/o not known, Aged: Major, Occ: not known, R/o H.No.7-5-114/6, Venkateswara Colony, Mahaboobnagar-509 002. Owner of Crime Vehicle Car bearing No.AP 22 AH 1616
2. C.SRIRAM REDDY, S/o C.Raja Reddy, Aged: Major, Occ: Driver, R/o H.No.3-4-103, Laxminagar, Ramanthapur, Hyderabad-500 013. Driver of Crime Vehicle Car bearing No.AP 22 AH 1616
(...Respondents No.1 & 2)
Please take Notice that the above named petitioner filed the above M.V.O.P No. 116 of 2025. U/sec. 166 of the MV Act-1988 and Rules 475/1B of A.P.M.V Rule 1989 and the Hon'ble Court ordered notice to you No.1 & 2 and the same case is posted for your appearance i.e Respondents No.1 &2. If you fail to appear on **24.11.2025** at:**10:30** A.M, before the above said Hon'ble Court in person or through an advocate the matter will be decided ex-parte.
// BY ORDER OF THE COURT//
P.ACHUTHAM REDDY
Advocate
Mobile No. 9848896888

PRAJAY
Prajay Engineers Syndicate Ltd.
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566, Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

STATEMENT OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30-09-2025

(Rs. in Lakhs)

S. No.	Particulars	Standalone			Consolidated		
		For the Quarter ended	Six Months ended	Corresponding Six Months ended	For the Quater ended	Six months ended	Corresponding Six Months ended
		30.09.2025	30.09.2025	30.09.2024	30.09.2025	30.09.2025	30.09.2024
		Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited	Un-Audited
1.	Total Income from Operations	479.53	1565.39	2018.93	1002.03	2844.57	3203.89
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(631.79)	(833.08)	(543.36)	(617.62)	(908.29)	(1107.46)
3.	Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	(631.79)	(833.08)	(543.36)	(617.62)	(908.29)	(1107.46)
4.	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(661.30)	(891.57)	(593.71)	(647.15)	(967.03)	(1158.24)
5.	Total Comprehensive income for the period [Comprising profit / (loss) for the period (after tax) and other Comprehensive income after tax)]	(661.34)	(891.60)	(593.89)	(647.19)	(967.06)	(1158.42)
6.	Paid up equity Share Capital (face value of Rs. 10/- each, fully paid)	6993.58	6993.58	6993.58	6993.58	6993.58	6993.58
7.	Earnings Per Share (of Rs. 10/- each) In Rs. (Not Annualised)						
	1. Basic (Rs.)	(0.95)	(1.28)	(0.85)	(0.93)	(1.39)	(1.66)
	2. Diluted (Rs.)	(0.95)	(1.28)	(0.85)	(0.93)	(1.39)	(1.66)

Notes: The above is an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the said Results is available on the Stock Exchanges websites at www.bseindia.com, www.nseindia.com, and also on the Company's website www.prajayengineers.com. The above financials have been reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at its meeting held on 13-11-2025. The Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 has been completed by the Statutory Auditors of the Company.

For **Prajay Engineers Syndicate Limited**

Place: Hyderabad
Date: 13. 11.2025

Sd/-
D. Vijaysen Reddy
(Chairman and Managing Director)
DIN:00291185

బిసి బిల్లుపై నోరు మెదపని బిజెపి ఎంపిలు

- దేవుడు పేరుమీద ఓట్లు అడిగేవారికి బుద్ధి చెప్పాలి
- గత బిఆర్‌ఎస్ పాలనలో వేలకోట్ల అవినీతి
- పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'42శాతం బిసి రిజర్వేషన్‌పై బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ నోరు మెదపడం లేదని, దేవుడు పేరు మీద ఓట్లు అడిగేవారికి భవిష్యత్‌లో బుద్ధి చెప్పాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేలకోట్ల అవినీతి జరిగిందని విమర్శించారు. మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారునిగా బాధ్యతలు స్వీకరించి.. మొదటిసారిగా నిజామాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా గురువారం నగరంలోని పులాంగ్ చౌరస్తా నుంచి పాత కలెక్టర్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డికి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన సన్మాన సభలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కాదని.. జిల్లా నుంచి అయనే మంత్రి అని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీ తెప్పించిన ఘనత సుదర్శన్ రెడ్డికే దక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు. కరీంనగర్-నిజామాబాద్ టెంపుల్ కారిడార్‌కు రూ.360 కోట్ల రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌస్‌లు నిర్మించబోతున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాను వ్యవసాయ, విద్యా, వైద్యపరంగా ముందంజలో ఉంచనున్నామన్నారు. బోధన్‌లో పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని, అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం హయాంలో నేతలు ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారని విమర్శించారు.

అనంతరం ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. సుదర్శన్‌రెడ్డికి ప్రభుత్వ సలహాదారుగా అవకాశం ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా విద్యార్థుల కలైన.. ఇంజనీరింగ్ కాలేజీ, వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. పాఠశాల, ఆస్పత్రుల్లో సౌకర్యాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్టు చెప్పారు. తనపై పెట్టిన బాధ్యతతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళతానన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. రూ.200 కోట్ల నిజాం షుగర్ ఫ్యాక్టరీ బాకీలు కట్టామని తెలిపారు. వ్యవసాయం పరంగా నిజామాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.500కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, చైర్మన్లు కేశవేణు, తాహెర్‌బిన్ హందాన్, ముప్ప గంగారెడ్డి, అంతిరెడ్డి రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నగేష్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నరాల రత్నాకర్, పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గేటు పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తీవ్ర విషాద ఘటన జరిగింది. ఆడుకుంటున్న బాలునిపై ఇనుప గేటు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బౌరంపేటలో ఓ నిర్మాణ భవనానికి వాచ్‌మన్‌గా పనిచేస్తున్న దంపతుల వద్దకు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామానికి చెందిన వారి మనవడు ఆకాష్ (7) బుధవారం వచ్చాడు. గురువారం బాలుడు నిర్మాణంలో ఉన్న భవనం ముందు ఆడుకుంటూ గేటు వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో బాలుడిపై అకస్మాత్తుగా భారీ ఇనుప గేటు పడిపోయింది. దాంతో తలకు తీవ్ర గాయమై చిన్నారి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు దర్యాప్తు ప్రారంభించారు. బాలుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిల్డర్ నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎసిబికి చిక్కిన ఆదిభట్ల టౌన్ ప్లానింగ్ అధికారి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లంచం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల టౌన్ ప్లానింగ్ అధికారి ఎసిబి అధికారులు చిక్కాడు. బిల్డర్ నుంచి రూ.75వేలు తీసుకుంటుండగా.. ఎసిబి అధికారులు గురువారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని టీసీఎస్ సమీపంలో నాలుగు వందల గజాలు గల ఇంటి స్థలం స్టిల్ట్ ప్లస్ నాలుగు అంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణ పర్మిషన్ కోసం స్థానిక బిల్డర్ నుంచి టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్ రూ.1.50 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దాంతో బిల్డర్ ఎసిబి అధికారులను సంప్రదించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారి అసిస్టెంట్ వంశీకి బిల్డర్ రూ.75 వేలు ఇస్తుండగా.. ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం మొబైల్ లోకేషన్ ఆధారంగా టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్‌ను జిల్లెల్లగూడలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా లంచం డిమాండ్ చేసినట్టు ఒప్పుకున్నాడు. దాంతో నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అలాగే ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో సాయంత్రం వరకు ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఇన్‌స్పెక్టర్స్ గౌస్ ఆజాద్, జగన్‌మోహన్‌రెడ్డి, మసియుద్దీన్, మధుసూధన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బస్సుల విధానంలో మార్పు తేవాలి

- ఆ బస్సుల నిర్వహణను ఆర్‌టిసికే ఇవ్వాలి
- ఈ విషయంలో కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- సిఎం రేవంత్‌రెడ్డికి జాన్‌వెస్లీ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్‌టిసిలకే నిధులివ్వాలి. విద్యుత్ బస్సుల కొనుగోలు, మెయింటనెన్స్, నిర్వహణను ఆర్‌టిసికే అప్పగించాలి. ప్రజా రవాణా సంస్థలను సామాజిక బాధ్యతగా చూడాలి. ఖర్చుకు-ఆదాయానికి మధ్య వస్తున్న వ్యత్యాసాన్ని ప్రభుత్వాలే భరించాలి. ఆర్‌టిసికి విద్యుత్ బస్సులను అప్పగించే విషయంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై రాష్ట్ర సర్కారు ఒత్తిడి తేవాలి' అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 'ప్రత్యామ్నాయ ఇంధనం, కాలుష్య నియంత్రణ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రమాదకరమైన విద్యుత్ బస్సుల విధానాన్ని తీసుకొస్తున్నది. బస్సుల నిర్వహణ మొత్తం ప్రయివేట్, కార్పోరేట్‌లకు కట్టబెట్టి, ఆయా కంపెనీలకే కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు సబ్సిడీగా ఇస్తున్నది. అత్యంత విలువైన ఆర్‌టిసి భూములు కూడా ప్రయివేట్ విద్యుత్ బస్సుల సంస్థలకు కట్టబెడుతున్నారు. కానీ, విద్యుత్ బస్సులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన బాధ్యత మాత్రం ఆర్‌టిసిలకు కేటాయిస్తున్నది. అలాగే టెండర్లను కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఐఎస్‌ఎల్ ఫైనల్ చేసి ఆర్‌టిసిపై భారం మోపుతున్నది. తక్షణమే ఈ విధానంలో మార్పులు చేసేలా కేంద్రంపై రాష్ట్ర సర్కారు ఒత్తిడి తేవాలి' అని వెస్లీ డిమాండ్ చేశారు. 'ప్రయివేటు విద్యుత్ బస్సుల డ్రైవర్లు, మెయింటనెన్స్ తదితరాలన్నీ ప్రయివేట్ కంపెనీలదే బాధ్యత. ఇది రెండు రకాలుగా నష్టం. ఆర్‌టిసిలో ఉన్నట్లు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు కావు. ఆయా కంపెనీలు తక్కువ వేతనంతో సిబ్బందిని నియమించుకోవడం వల్ల బలహీన, వెనుకబడిన తరగతుల నిరుద్యోగులకు తీవ్రనష్టం జరుగుతుంది. ఇప్పటికే పని చేస్తున్న డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌లతో పాటు, మిగతావారు అదనపు సిబ్బందిగా మిగలడంతో వారి ఉద్యోగ భద్రతకే ప్రమాదం వాటిల్లుతుంది' అని ఆందోళన వ్యక్తం చేశారు. 'మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్ బస్సుల పథకాలను సమర్థిస్తూ రాష్ట్రంలో వెంటనే 2800 ఆర్‌టిసి బస్సులను, 2030 నాటికి మొత్తం 9800 ఆర్‌టిసి బస్సులను విద్యుత్ బస్సులుగా మారుస్తామని విధాన ప్రకటన చేసింది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తమ ప్రజల అవసరాల మేరకు బస్సులు సమకుర్చుకొనే అవకాశం వుండదు. బస్సుల నిర్వహణ ఖర్చు, ఆదాయానికి మధ్య వ్యత్యాసం పెరిగి ఆర్‌టిసికి పెనుభారంగా మారుతుంది' అని జాన్‌వెస్లీ హెచ్చరించారు. విద్యుత్ బస్సుల మౌలిక అవసరాల కల్పన బారాన్ని ప్రయాణీకులపై వేయడాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యుత్ బస్సుల్లో రూ.10, రూ.20 అదనంగా చార్జి వసూలు చేస్తున్నారని విమర్శించారు. అన్ని రకాల బస్సుల్లోనూ చార్జీలు పెంచిన విషయాన్ని ప్రస్తావించారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

- 8 మంది ఉద్యోగులను కాపాడిన జీడిమెట్ల పోలీసులు
- రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫైళ్లు పూర్తిగా దగ్ధం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లోనే ఫైళ్లు, ఫర్నీచర్ దగ్ధమయ్యాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది. తీవ్ర భయాందోళనకు గురైన ఉద్యోగులు బయటకు పరుగులు పెట్టారు. అదే సమయంలో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఎనిమిది మంది సిబ్బంది దట్టమైన పొగ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మంటల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఫైరింజిన్‌లతో ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చింది. రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫైళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రెవెన్యూ రికార్డులకు సంబంధించిన విలువైన సమాచారం కాలి బూడిదైంది. ప్రాణ నష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని భావిస్తున్నారు.. ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. జిహెచ్‌ఎంసిలో రెవెన్యూ విభాగం ముఖ్యమైనది కావడంతో అగ్నిప్రమాదంపై అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

తాండూరులో నకిలీ నోట్ల కలకలం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ జిల్లా తాండూరులో రూ.500 నకిలీ నోట్ల తయారీ కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో ఓ ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో గుట్టు రట్టయ్యింది. ముఠా వెనుక ఉన్న సూత్రదారి నకిలీ నోట్లు ఎలా తయారు చేస్తారు? వాటిని ఎలా చెలామణి చేస్తారు? అనే షాకింగ్ నిజాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. కోస్గి మండలం గుండిమల్ గ్రామానికి చెందిన కస్తూరీ రమేష్‌బాబు, అతని సోదరి రామేశ్వరీపై గతంలో నకిలీ నోట్ల విషయంలో పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదై ఉన్నాయి. కొన్ని నెలలుగా రమేష్‌బాబు, రామేశ్వరీ.. తాండూరు పట్టణం కోకట్ రోడ్డు మార్గంలోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. గతంలోనే నకిలీ నోట్ల తయారీలో నైపుణ్యం ఉన్న రమేష్ బాబు రూ.500 నోట్లను అసలు మించి ఉండేలా నకిలీ నోట్లను తయారు చేశాడు. వాటిని చెలామణి చేసేందుకు ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్టు పెట్టారు. ఇది చూసిన అబ్దుల్ వహీద్, తహాన్.. రమేష్‌ను సంప్రదించారు. వారు ఓ ముఠాగా ఏర్పడి నోట్ల చెలామణికి పాల్పడుతున్నారు. కస్తూరి రమేష్ బాబు ముందుగా 500 నోటును స్కాన్ చేసి ప్రింట్ తీస్తారు. జేకే బాండ్ పేపర్‌తో సమానంగా కట్ చేసి.. ఆ వెంటనే ఓ గ్రీన్ ట్యాగ్‌ను పేవికాల్‌తో అతికించి అసలుకు మించిన నకిలీ నోటును తయారు చేస్తాడు. అనంతరం రమేష్ బాబు నుంచి వాహిద్, అతని స్నేహితులు ఒక అసలు నోటుకు నాలుగు నకిలీ తీసుకుని, తరువాత వారు సోహైల్, ఫాహెద్ అలీలకు ఒక అసలు నోటుకు మూడు నకిలీ నోట్లు, అ తరువాత వారిద్దరు ఇమ్రాన్, ఓమర్.. ఒక అసలు నోటుకు రెండు నకిలీ నోట్లు అందిస్తూ చెలామణిని ప్రారంభించారు. ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 950 నోట్లను స్వాదీనం చేసుకున్నారు. 950 నకిలీ నోట్లతో రూ.4.75లక్షలను తయారు చేశారని తెలిపారు. ఈ మేరకు రమేష్ బాబుతోపాటు 8 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎండి జహంగీర్

సిపిఎం ఆధ్వర్యంలో ఆర్థిక, సామాజిక సర్వే

- పాలకవర్గాల్లేక ఎక్కడి సమస్యలు అక్కడే..
- అడ్డగూడూరు మండలంలో సర్వేను ప్రారంభించిన జహంగీర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రామాల్లో సమస్యలతోపాటు ఆర్థిక, సామాజిక కుటుంబ స్థితిగతులను తెలుసుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో మొదటి విడత సర్వే ప్రారంభమైంది. ఈ క్రమంలో గురువారం పలు జిల్లాల్లో నాయకులు, కార్యకర్తలు సర్వే నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ ఆర్థిక, సామాజిక కుటుంబ సర్వేను జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పాలకవర్గాలు లేక సుమారు పది నెలలు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకుండా.. ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిస్తూ కాలం గడుపుతోందని, సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతోందని విమర్శించారు. గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 492 సర్వే నెంబర్‌లో ఉన్న భూమిలో వారికి పక్కా పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు.

ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, తాము గ్రామాల్లో ప్రతి గడపకూ పోయినపుడు ప్రజలు చెబుతున్న బాధ వర్ణనాతీతంగా ఉందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 గ్రామాల్లో ఆర్థిక, సామాజిక కుటుంబ సర్వే మొదటి విడతగా నిర్వహిస్తున్నామని, వెలుగులోకి వచ్చిన సమస్యలను క్రోడీకరించి.. మళ్లీ రెండో విడత సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, శాఖ కార్యదర్శి బండి నర్సింహాస్వామి, ఆకుల సోమల్లు, మామిడ్ల నర్సయ్య, యాదగిరి, బొమ్మగాని వీరయ్య, కన్నెబోయిన సోమయ్య, బండి యాదయ్య, పనుమాటి నాగయ్య, బీనబోయిన భద్రయ్య, బండి నర్సింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రెసోనెన్స్ 'రెసోఫెస్ట్ 2025'

ప్రజాశక్తి - హైదరాబాద్

రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు, స్కూళ్లు సంయుక్తంగా వార్షిక విద్యా మహోత్సవం 'రెసోఫెస్ట్ 2025'ను గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఈ వేడుక వైభవంగా సాగింది. రెండు రోజుల ఈ వేడుకలో మొదటి రోజు హైదరాబాద్, తెలంగాణలోని 35 క్యాంపస్‌లకు చెందిన ఏడు వేల మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఆ సంస్థ తెలిపింది. ఈ ప్రారంభ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య, బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ సిఇఒ, ఎండీ డాక్టర్ జయతీర్థ్ ఆర్ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



పద్య నాటకం సంగీతం, సాహిత్య అనుబంధం

- ప్రముఖ జర్నలిస్ట్ శంకర నారాయణ

ప్రజాశక్తి కల్చరల్

పద్య పౌరాణిక నాటకం సంగీత సాహిత్య అనుబంధంతో కలిసి వుంటాయని ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ అన్నారు. తిరుపతి వెంకట కవులు రచించిన పాండవోద్యోగ విజయాలులోని పద్యాలు ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. త్యాగరాయ గానసభలోని సంగీత నృత్య కళా వేదికపై శారద కళా నికేతన్ నిర్వాహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పద్య నాటక ముగింపు సభ జరిగింది. దుర్యోధన ఏక పాత్రను కాసన్న హావ భావాలు నటనతో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ రాయబారములోని శయన దృశ్యంలో కృష్ణుడుగా సలీం, అర్జునుడిగా పట్టాభి రామ శర్మ, దుర్యోధనడుగా కసయ్య పోటా పోటీగా పద్యాలను ఆలపించి ప్రేక్షక ప్రశంస పొందారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శంకర నారాయణ పాల్గొని కళాకి మతకుల ప్రాంత బేధాలు లేవని ఆసక్తితో సలీం పద్యలను రాజ బాబు వద్ద నేర్చుకుని కృష్ణుని పాత్రలో వొదిగి పోయారని చెప్పారు. జర్నలిస్టుల వల్ల కళలకు ప్రచారం లభిస్తోందని వివరించారు. సలీంకు రంగస్థల నట రత్న బిరుదుతో సత్కరించారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ నాటక ప్రదర్శనలకు ఉచితంగా ఆడిటోరియం ఇవ్వాలని కోరారు. రాజబాబు అనిల్ కార్యక్రమ నిర్వహణ చేశారు.

పాత ఇల్లు కూలి ఇద్దరు కార్మికులు దుర్మరణం

- ఇంటి యజమానిపై కేసు

కూలిన ఇంటిని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాత భవనాన్ని కూల్చేస్తున్న సమయంలో ఇల్లు కూలి అక్కడ పనిచేస్తున్న కార్మికులపై పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన మహబూబ్‌నగర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గురువారం జరిగింది. స్థానికులు సీఐ అప్పయ్య సమాచారం ప్రకారం.. యజమాని లక్ష్మణ్ తన ఇంటిని మరమ్మతులు చేసేందుకు కొందరిని పిలిపించారు. ఇంటికి ఆనుకొని ఉన్న రాగి చెట్టును తొలగిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇల్లు కూలిపోయింది. అందులో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. పాత ఇల్లు కావడం వల్ల సహాయక చర్యల్లో పాల్గొన్న మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికీ ఆటంకాలు ఎదురవుతున్నాయి. మృతిచెందిన కార్మికుల వివరాలు ఇంకా తెలియలేదు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయబోయిని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాత భవనం కావడం.. యజమాని తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా.. చట్టం పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పట్టణంలో పురాతన భవనాలు, వర్షం వల్ల దెబ్బతిన్న భవనాలను గుర్తించి వెంటనే కూల్చేయాలని, అక్కడి కుటుంబాలను తరలించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఇంటి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

మహబూబ్‌నగర్ పట్టణంలో గురువారం ఇల్లు కూలి చనిపోయిన ప్రతి కార్మికుడి కుటుంబానికీ ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటితోపాటు వారి పిల్లలను ప్రభుత్వమే చదివించాలి. గాయపడిన కార్మికులకు ప్రభుత్వమే వైద్యం అందించి రెండు లక్షల రూపాయలు అందించాలి.

బాధిత కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి సురేష్

మృతిచెందిన వారి కుటుంబాలకు రూ కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. పొట్టకూటి కోసం కూలికి వెళ్లిన కార్మికులు ప్రాణం కోల్పోడం బాధాకరం. బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. ఎలాంటి భద్రత కల్పించకుండా కార్మికుల మృతికి కారణమైన ఇంటి యజమానిని అరెస్టు చేయాలి.

911 से आपके लिए "केंद्रित" "CENTR
सेन्ट्रल बैंक
Central Ba

సెంట్రల్ బ్యాంక్ వరుస రుణ క్యాంప్‌లు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా నవంబర్ నెలలో రుణాల జారీ కోసం ప్రత్యేకంగా క్యాంప్‌లను ఏర్పాటు చేస్తోన్నట్లు ప్రకటించింది. ఈ నెల 14న వ్యవసాయ ఆధారిత రుణ శిబిరాలు, 21న ఎంఎస్‌ఎంఇ లోన్ క్యాంప్, 28న రిటైల్ లోన్ క్యాంపెయిన్‌ను చేపడుతున్నట్లు వెల్లడించింది. ఖాతాదారులకు రుణాలను చేరువ చేయడమే వీటి లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ వరంగల్ రీజినల్ హెడ్ వి క్రిష్ణమోహన్ తెలిపారు. ఈ క్యాంప్‌ల్లో రైతులకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు సంబంధించిన రుణాలపై అవగాహన కూడా కల్పించనున్నామన్నారు. అదే విధంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు రుణ ఆమోద పత్రాలను కూడా ఇవ్వనున్నామని పేర్కొన్నారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన స్కూల్ బస్

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆగి ఉన్న ఆటోను స్కూల్ బస్ ఢీ కొట్టిన ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చొప్పకట్లపాలెంలో గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో ఉన్న 30 మంది విద్యార్థులు ప్రాణాలనుంచి బయటపడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నల్లపు నరసింహారావు గృహ వస్తువులను అమ్ముకునే వారికి కిరాయి నిమిత్తం గురువారం ఉదయం చొప్పకట్లపాలెం వచ్చారు. గ్రామంలో వారు వస్తువులు అమ్ముకుంటుండగా నరసింహారావు ఆటోను రోడ్డు పక్కన ఉంచి ఆటోలోనే కూర్చొని ఉన్నారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని ఓ ప్రయివేటు హైస్కూల్ బస్సు చిరునోములలో విద్యార్థులను ఎక్కించుకొని చొప్పకట్లపాలెం బయలుదేరింది. చొప్పకట్లపాలెం గ్రామం ముందు ప్రధాన రహదారికి అడ్డంగా గాడి ఉంది. ఆ గాడిలో బస్సు దిగగానే బస్సు కమాన్ కట్ట విరిగింది. దాంతో బస్సు స్టీరింగ్ (స్టక్) పట్టుకుపోవడంతో ఎడమ వైపు వెళ్లాల్సిన బస్సు పూర్తిగా కుడివైపు వేగంగా వెళ్లి ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టింది. ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ఆటోలో ఉన్న డ్రైవర్ నరసింహారావు ఆటోలోనే ఇరుక్కుపోయాడు. వెంటనే స్థానికులు స్పందించి ఆటోలో నుంచి డ్రైవర్‌ను బయటకు తీయటానికి సుమారు అర్ధగంట పాటు శ్రమించారు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ ముఖానికి తీవ్ర గాయాలు కాగా కాలు విరిగింది. బస్సు ముందు భాగం కూడా దెబ్బతిన్నది. ప్రమాదానికి గురైన బస్సు ఆటోని ఢీ కొట్టి ఓ ఇంటు ప్రహరీ గోడ వరకు వెళ్లి ఆగిపోయింది. ఆ సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారు. బస్సు ప్రమాదానికి గురైన సంఘటన తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

- జిఒ 1449 రద్దు చేయాలి : పూసం సచిన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ ఏజెన్సీ డిఎస్‌సి వేయాలనీ, గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాదులో సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పూసం సచిన్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న 3,431 బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమశాఖలో పోస్టులను కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు వీలుగా తెచ్చిన జీవో నంబర్ 1449ను రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బ్యాక్‌లాగ్ పోస్టుల్లో 1,300పైగా టీచర్ పోస్టులే ఉన్నాయని తెలిపారు. మిగతా పోస్టులను జనరల్ పద్ధతిలో భర్తీ చేయాలనీ, జీవో నంబర్ 3ను అమలు చేసి స్థానిక గిరిజన యువతకు అవకాశాలు కల్పించాలన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న గిరిజన యువతకు ఉద్యోగాల కల్పన కోసం క్యాలెండర్ విడుదల చేయాలని పూసం సచిన్ డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా భర్తీ కోసం ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పేరుతో రిజర్వేషన్ల కోత విధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోడు వ్యవసాయానికి బ్యాంకు రుణాలిచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. గిరిజన విద్యా సంస్థల్లో మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, చలికాలం ప్రారంభమైనందున తక్షణమే హీటర్లను ఏర్పాటు చేసి వేడినీళ్ల సౌకర్యం కల్పించాలనీ, దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. పిఎం జన్మన్ కింద కేంద్ర ప్రభుత్వం పివీ టీజీలకు ఇండ్ల నిర్మాణం కోసం ఇవ్వాల్సిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏజెన్సీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుపడకుండా చర్యలు తీసుకోవాలనీ, వాటికి అనుమతులివ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలపై కులదురహంకార హత్యలు, దాడులు జరుగుతున్న ప్రభుత్వము అధికారులు స్పందన కరువైందనీ, రాష్ట్రంలో ఆదివాసీలకు భద్రత లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు పెరిగిపోతున్నాయనీ, దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిజిపి తక్షణమే సమీక్షించి బాధితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు

కాపాస్ యాప్‌తో తీరని నష్టం

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కాపాస్ యాప్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసులకు తీరని నష్టం చేస్తున్నదని పూసం సచిన్ తెలిపారు. ఆదివాసీలకు దానిపై అవగాహన లేక ఆయా ప్రాంతాల్లో యాప్ పని చేయకుండా ప్రయివేటుకు అమ్మి దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాను అతివృష్టితో ఏజెన్సీ ప్రాంతాల్లో తీరని పంట నష్టం జరిగిందని తెలిపారు. దీనికి తోడు ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తే ఆదివాసీలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే 20 వరకు తేమ శాతం నిబంధన సడలించి, సిసిఐ నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందారు రవికుమార్, ఎర్మ పున్నం, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆత్రం తనుష్, పొలం రాజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి చిరంజీవి, జెజ్జరి దామోదర్, కోరెంగా మాలశ్రీ, ఉయిక విష్ణు, మడవి నాగరావ్, భాగాల రాజన్,న సూడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రెసోనెన్స్ 'రెసోఫెస్ట్ 2025'

ప్రజాశక్తి - హైదరాబాద్

రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు, స్కూళ్లు సంయుక్తంగా వార్షిక విద్యా మహోత్సవం 'రెసోఫెస్ట్ 2025'ను గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఈ వేడుక వైభవంగా సాగింది. రెండు రోజుల ఈ వేడుకలో మొదటి రోజు హైదరాబాద్, తెలంగాణలోని 35 క్యాంపస్‌లకు చెందిన ఏడు వేల మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఆ సంస్థ తెలిపింది. ఈ ప్రారంభ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. వీరిలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య, బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ సిఇఒ, ఎండీ డాక్టర్ జయతీర్థ్ ఆర్ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మైనర్‌పై లైంగికదాడి

- కామారెడ్డి జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన ఘటన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ భార్గవ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు నాలుగు నెలలుగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బాలికను బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు మెదక్‌లోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు బాలిక మూడు నెలల గర్భవతి అని తెలపడంతో దిక్కుతోచని స్థితిలో నాగిరెడ్డిపేట్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. బాలికను సఖీ కేంద్రానికి తరలించారు.